పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## స్మార్ట్ మీటర్ల వ్యతిరేకంగా వామపక్ష పార్టీల మహాధర్నా

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 5**

పల్నాడు జిల్లా నరసరావుపేట డీఈ విద్యుత్ కార్యాలయం ఎదుట మంగళవారం సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ, యుసిపిఐ, సిపిఐ (ఎంఎల్) పార్టీలు మరియు ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలన్న డిమాండ్‌తో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ, ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2022-23 సంవత్సరాల సర్‌చార్జీలు, ట్రూఅప్ చార్జీలు, సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు. ఇప్పటికే కరెంట్ చార్జీలు ఎక్కువగా రావడమే ప్రజలకు భారమయినా సమయంలో, ఇప్పుడు మరోసారి స్మార్ట్ మీటర్ల వల్ల సుమారు రూ.13,000 కోట్ల మేర ప్రజల నుంచి వసూలు చేయాలని యత్నించడాన్ని ఆయన ఖండించారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డంత పని అవుతుందని అయన పేర్కొన్నారు.. నారా చంద్రబాబు నాయుడు కి విద్యుత్ ఉద్యమ చరిత్ర తెలుసు. ప్రజల మద్దతుతో స్మార్ట్ మీటర్లను ఉపసంహరించకపోతే, విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే మరిన్ని ఉద్యమాలు చేపడతాం, అని ఆయన స్పష్టం చేశారు. ఈ ధర్నాలో సిపిఐ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ సత్యనారాయణ రాజు, సిపిఐ నాయకులు ఎస్.కే.చిన్న, జనసేన పార్టీకి చెందిన కోటి రాజు, సిపిఎం నాయకులు ఆంజనేయ నాయక్, డి. శివకుమారి, ఎస్.కే. సిలారు, సిపిఎం ఎంఎల్ నాయకులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# కూటమి ప్రభుత్వంలో రాజకీయాలకు
# అతీతంగా సంక్షేమాభివృద్ధి

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**
**అర్హులందరికీ పథకాలు అందేలా**
**అధికారులు చూడాలి**
**విద్యార్థులకు సైకిళ్లు, దివ్యాంగులకు**
**త్రిచక్ర వాహనాల పంపిణీ**
**1.66 కోట్లతో ఆయుష్మాన్ ఆరోగ్య**
**మందిర్ ప్రారంభించిన గొట్టిపాటి**












**పెన్ పవర్, ఆగస్టు 5,అద్దంకి**

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులతో పాటు కూటమి నేతలు కూడా బాధ్యత తీసుకోవాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని కొరిశపాడులో మంగళవారం మంత్రి గొట్టిపాటి పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని దండు రామకృష్ణారెడ్డి ఉన్నత పాఠశాలలోని 56 మంది విద్యార్థిని, విద్యార్థులకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాలకు విద్యార్థులు ఉత్సాహంగా రావడానికి సైకిళ్లు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ శాతం లేకుండా విద్యార్థులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేయడం లక్ష్యంగా నిర్ణయించుకున్నామని మంత్రి తెలిపారు. సైకిళ్లు పంపిణీ చేయడానికి అవసరమైన నిధులను సెంబ్ కార్ప్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు తమ సీఎస్ఆర్ నిధుల నుంచి వెచ్చించి ఇచ్చారని తెలిపారు. విద్యార్థులకు సైకిళ్లు అందజేయడంలో సెంబ్ కార్ప్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ వారు చూపిన చొరవను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందించారు. పాఠశాలలో చదువుకునే 6 నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల రాజకీయాలతో సంబంధం లేకుండా విద్యార్థులకు నాణ్యమైన వాటినే సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం క్రింద ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 13 వేల రూపాయల వంతున తల్లుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటం శు భ పరిణామమని అయన స్పష్టం చేశారు. డిసెంబర్ నాటికి మొత్తం 10,000 సైకిళ్లను అద్దంకి నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తల్లికి వందనం, గ్యాస్ పథకాలనూ అమలు చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క వితంతు పెన్షన్ కూడా ఇవ్వలేదని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. కూటమి వచ్చిన వెంటనే సుమారు 1.10 లక్షల వితంతు పెన్షన్లను అర్హులకు అందించామన్నారు. ముందుగా 1.66 కోట్లతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. ఈ వైద్యశాల నిర్మాణంతో పేదలకు వైద్యం మరింత అందుబాటులోకి వస్తుందన్నారు. అనంతరం అంబేద్కర్ నగర్ లో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. జగజ్జీవన్ రావు కాలనీలో 31 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను కూడా మంత్రి ప్రారంభించారు. అనంతరం కొరిశపాడులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వేగవంతం చేశామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి గొట్టిపాటి వివరించారు. కూటమి ప్రభుత్వంలో పథకాల అమలు జరుగుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. కొరిశపాడులో 15 మంది దివ్యాంగులకు మోటర్ ట్రై సైకిళ్లను మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఇప్పటికి 110 మంది దివ్యాంగులకు వాహనాలను ఉచితంగా అందించామన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొరిశపాడు ప్రజలు మరో 20, 30 సంవత్సరాలు వెనుతిరిగి చూడకుండా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇప్పటికే 50 లక్షలతో ఎస్సీ కాలనీలో రోడ్లు, సైడ్ డ్రైన్లు వేయడంతోపాటు గ్రామంలో 150 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. కొరిశపాడు గ్రామంలో డొంక రోడ్లను కూడా అభివృద్ధి చేశామని తెలిపారు. అన్నదాతలకు ఇబ్బంది లేకుండా పొలాలకు వెళ్లే రోడ్లను కూడా అభివృద్ధి చేసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులతో పాటు స్థానిక కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



**పెన్ పవర్, ఆగస్టు 5, సంతమాగులూరు**

సమాజ శ్రేయస్సు కోసం అనునిత్యం సంకల్పంతో ముందుకు వెళ్తున్న కలం కార్మికుల (జర్నలిస్టులు) సమస్యలను పరిష్కరించాలని సంతమాగులూరు మండలం ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్ పాత్రికేయుల బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీడబ్ల్యూజే రాష్ట్ర సంఘం పిలుపునిచ్చిన 'డిమాండ్స్ డే' కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ కె.రవిబాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా గౌరవ అధ్యక్షులు గుర్రాల రామ్మోహన్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇస్తున్న అక్రిడేషన్లు విషయంలో పాత వాటికి బదులుగా జీవో జారీ చేసి కొత్తగా అందరికీ ఇవ్వాలన్నారు. అలాగే అక్రిడేషన్ల కమిటీలో జర్నలిస్ట్ సంఘాలకు చోటు కల్పించాలన్నారు. హెల్త్ స్కీం, ప్రమాద బీమాలను అమలు చేయాలని కోరారు. వీటితోపాటు ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, నిర్మాణానికి చేయూత ఇస్తామని ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వ నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆదర్శ మల్టీ మీడియా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గుర్రాల రామ్మోహన్, అధ్యక్షులు అంగలకుదిటి కోటేశ్వరరావు, కార్యదర్శి షేక్.నాగూర్ వలి కోశాధికారి ఆంజనేయులు తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## అమరావతి రైతులు
# వైసిపి హయాంలో దగా

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్**




**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.05**

గుంటూరు నగరంలో బీజేపీ కార్యకర్తలు నేతలు ఘనంగా స్వాగతం పలికారు. గతంలోనే గుంటూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కోసం 100కోట్ల యూ జీ డి నిధులు సంక్షన్ చేసాం. అమరావతి అభివృద్ధి విషయంలో మేము ఎప్పుడూ కట్టిబడి ఉంటాము. గత వైసీపీ ప్రభుత్వ దగాతో అమరావతి రైతులు నిర్వీర్యం అయిపోయారు. కూటమి ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణం విషయంలో పెద్దన్న పాత్ర పోషిస్తుంది. అమరావతి ఆయువు పట్టు ఓ ఆర్ ఆర్ నిర్మాణం పై ప్రత్యేక దృష్టి పెట్టి10వేల కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగింది. కోట్లాది రూపాయల నిధులతో అమరావతి పనులు ప్రారంభం అయ్యింది. గుంటూరు మిర్చి యార్డ్ పై ప్రత్యేక దృష్టి సారించింది మిర్చి రైతులను ఆదుకోవడాని బీజేపీ ముందుంటుంది. స్పైసీస్ బోర్డు, వ్యవసాయ కూటమి సంబంధ ఆలోచలనలో మేము ప్రధాన భాగస్వామ్యం చేయడంలో ముందుంటాం. డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయి. గత5సం. ల వైసీపీ సర్కార్ తో బీజేపీ ఎప్పుడూ సహకారం అందించలేదు.బీజేపీ ఎప్పుడు అమరావతి రాజధాని అభివృద్ధి కి కట్టుబడి ఉంది. వైసీపీ మూడు రాజధానులు అంటూ రైతులను దగా చేసింది, దాడులు చేసింది అందుకే మేము వారి తీరును అడ్డుకున్నాము. అమరావతి భూసమీకరణ ప్రపంచంలోనే ఒక చరిత్ర సృష్టించింది రైతులకు ఎప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అమరావతిలో ప్రాజెక్ట్స్ నిర్మాణం కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు పరుగులు తీస్తున్నారు. అమరవతి గెజిట్ నోటిఫికేషనపై వైసీపీ అధినేత జగన్మోహన్ చేసిన అరాచకాలు చాలా దుష్ప్రభావం చూపింది. కూటమిలో బీజేపీ, జనసేన, టీడీపీ కలిసిమెలిసి ఉన్నాయి. బీజేపీ కార్యకర్తలు ఎక్కువగా కలిగిన పార్టీ కేంద్ర పథకాలు ప్రజలకు ఎప్పట్టికప్పుడు చేరవేస్తూనే ఉన్నాము. ల్యాండ్ పూలింగ్ అనేది చరిత్రాత్మక విషయం, రైతులకు ప్లాట్స్ అలాట్మెంట్ అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరలోనే అందిస్తాము. 2వ విడత ల్యాండ్ పూలింగ్ విషయంలో మేము వ్యతిరేకంగా, అనుకూలంగా అనే విషయాన్ని సమర్థించం. జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈవిలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ రామకృష్ణారెడ్డి దారా సాంబయ్య బిట్రా శివన్నారాయణ మకుటం శివ యశ్వంత్ యడ్లపాటి స్వరూపరాణి ఈదర శ్రీనివాసరెడ్డి భీమినేని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జననం, బాల్యం అద్భుతం




**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు,5**

సమరసత సేవా ఫౌండేషన్ భట్టిప్రోలు మండల సమావేశం సోమవారం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాపట్ల జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మి మాట్లాడుతూ శ్రీకృష్ణ జననం అద్భుతమని పుట్టగానే యమునా నది దారి ఇచ్చిందని విషము పాలు ఇవ్వటానికి వచ్చిన పోతనను రక్తం పీల్చి సంహరించాడన్నారు.ఖాళీయ మర్దనం,కంస సంహారం,నోటిలో పద్నాలుగు లోకాలను చూపించటం, రాతిరోలు లాక్కొని వెళుతూ ఇద్దరు గంధర్వులకు మోక్షం ప్రసాదించాడని,పాలు వెన్న మీగడలను తోటి బాలురు అందరికీ పౌష్టికాహారంగా పంచారన్నారు.ఇలాంటి అద్భుతాలు మానవ మాత్రులకు సాధ్యం కాదని,అందుకే శ్రీకృష్ణుని జననం బాల్యం ఒక అద్భుతమన్నారు.శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉత్సవాలు జరుపుకోవాలన్నారు.జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రావణ మాసం హిందువులకు శుభప్రదమైన మాసం అని లక్ష్మీ అమ్మవారు ఐశ్వర్య ప్రదాయిని ధర్మ రక్షా బంధనం కార్యక్రమం జరుపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. ఆగస్టు నెలలో,9వ తేదీ రెండవ శనివారం సత్సంగం పౌర్ణమి సామూహిక హారతులు నిర్వహించాలని ,5, 19 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు.ప్రతి గ్రామంలో ధర్మరక్షాబంధన్ కార్యక్రమాలు ధార్మిక సమితి ఆధారంగా నిర్వహించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు జిల్లా ప్రభుత్వ సంబంధాల ప్రముఖ్ బొలగాని వెంకటేశ్వర్లు,ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు,బండారు శ్రీనివాసరావు,బూర్లె అరుణకుమారి పసుపులేటి శ్రీలక్ష్మి, వేల్పూరి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల ఆకస్మిక తనిఖీల్లో కార్యదర్శుల పనితీరు పై కమిషనర్ పులి శ్రీనివాసులు ఆగ్రహం





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 05**

నగరంలోని వార్డ్ సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా సమయ పాలన పాటిస్తూ, కార్యాలయ పని వేళల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారీదనంతో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ శనక్కాయల ఫ్యాక్టరీ దగ్గరలోని 32, 33, 38, కుగ్లర్ హాస్పిటల్ రోడ్ లోని 34, గుంటూరు వారితోట లోని 29, 30, 34, 38 వార్డ్ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత హాజరు రిజిస్టర్లు తనిఖీ చేసి సచివాలయ కార్యదర్శుల హాజరు సక్రమంగా లేకపోవడం, పని వేళల్లో మూవ్మెంట్ రిజిస్టర్ లో నోట్ చేయకుండా వెళ్ళడం గమనించి, ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా సచివాలయాల్లో మూవ్మెంట్ రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయని కార్యదర్శులు తమను కలిసి వివరణ ఇవ్వాలని, సచివాలయంలో ఎవ్వరూ లేకుండా తాళం వేసిన 34వ వార్డ్ సచివాలయం కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఇక నుండి వార్డ్ సచివాలయాలను ప్రతి రోజు ఆకస్మిక తనిఖీలు చేస్తామని, కార్యదర్శులు ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించ కుంటే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ సర్వేలు లేదా ఇతర కార్యక్రమాలు ఉంటే తప్పనిసరిగా మూవ్మెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలని, సెలవులు తమ నోడల్ లేదా విభాగ అధికారి ద్వారా మంజూరు చేసుకోవాలన్నారు. కార్యదర్శులు స్థానిక సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి సచివాలయం పరిధిలోనే చర్యలు తీసుకోవాలని, అప్పుడే సిబ్బంది స్థానికులకు సత్సంబంధాలు ఉంటాయన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రజల సర్వీస్ రిక్వస్ట్ లు పెరగాలన్నారు. ప్రతి కార్యదర్శి తమ విభాగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేసుకోవాలని తెలిపారు.

# రహదారుల అభివృద్ధికి బాటలు

## రావిపాడు నుంచి సంతగుడిపాడు రహదారి అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు






**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 5**


నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మంగళవారం రావిపాడు నుంచి సంతగుడిపాడు వరకు రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నాబార్డ్ నిధులతో రూ. 1.75 కోట్ల వ్యయంతో ఈ రహదారి నిర్మాణం జరగనుంది. ఈ సందర్భంగా శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణం, మరమ్మతుల కోసం గణనీయమైన నిధులు కేటాయించారని ఆయన పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2,000 కి.మీ. కొత్త రహదారుల నిర్మాణం కోసం రూ. 1,000 కోట్లు, దెబ్బతిన్న రహదారుల మరమ్మతుల కోసం రూ. 500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో 1,883 కి.మీ. రహదారుల నిర్మాణానికి రూ. 85,000 కోట్ల ఖర్చుతో ప్రాజెక్టులు చేపట్టాలని ప్రతిపాదించగా రాబోయే రెండేళ్లలో రూ. 1 లక్ష కోట్లు కేటాయించేందుకు కేంద్రం హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు కొల్లి బ్రహ్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ రహదారి అభివృద్ధి పనులు స్థానిక సంచార వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు ప్రాంతీయ మౌలిక వసతులను బలోపేతం చేస్తాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

# సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే









**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 05**

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని చీరాల మండలం సాల్మన్ సెంటర్ నందు నిర్వహించిన "సుపరిపాలనలో-తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య తొలుత గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు జప్రజల సేవలో ప్రభుత్వం కార్యక్రమం ద్వారా జవాట్సప్ గవర్నెన్స్ ద్వారా 200 సేవలు ప్రజలకు నేరుగా అందిస్తున్నామని అన్నారు. శ్రీనిధి ద్వారా నాలుగు గ్రూపులకు 19 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు నూతనంగా 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. ఆగస్టు 7 తారీఖు నుండి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్నామని మగ్గాలకు 200 యూనిట్లు మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని అన్నారు ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని అన్నారు. ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని ఏమైనా ఏమైనా సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ గత వైసిపి పాలనలో సీఎం జగన్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాడని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం దిశగా నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్ , చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం , వడగ రాజా, సిద్ధి బుచ్చేశ్వరరావు, గొడుగుల గంగరాజు, ఎంపీడీవో , ఏపిఎం మధు, అధికారులు కూటమి నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆర్ఎంపి పిఎంపి సంఘాల సమైక్య వర్ధిల్లాలి- కొండిశెట్టి సురేష్ బాబు.



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 05**

మంగళగిరి 5/08/25 ఏపీ ఏం స్ ఏం ఇ చైర్మెన్ తమ్మారెడ్డి శివ శంకర్ ను తమ కార్య లయం నందు కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు జాతీయ ఆర్ఎంపి పిఎంపి సంఘాల సమైక్య అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఏపీ అధ్యక్షులు బి ఆర్ ఆంజనేయులు ఎన్నికల సమయంలో జన వాణి మచిలీపట్నం కార్య క్రమం లో ఉప ముఖ్యమంత్రి సీఎం పవన్ కళ్యాణ్ గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటి కి సంవత్సరం కాలం గడిచినప్పటికీ గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కారం కాలేదని నాటి నుండి నేటి వరకు కనీసం అపాయింట్మెంట్ కూడా దొరకడం లేదని గ్రామీణ విద్య సమస్యలు పరిష్కరిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం జరిగిందని ఆయన నమ్మి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ వైద్యులు అందరూ సహాయ శాఖల అందించాలని కోటమ్మ ప్రభుత్వం గెలవడానికి ముఖ్య కారకులుగా గ్రామీణ వైద్యులు నిలిచారని సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేయవలసిందిగా కోరుతూ గతంలో ఉన్న జీ వో 429 .465 ను ఆధారంగా గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం చేయవలసిందిగా తెలియ చేశారు ఉప ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కోరుతూ అనేక సందర్భాల్లో వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని నేటికీ అపాయింట్మెంట్ దొరకలేదని రాబోయే గ్రామస్థాయి ఎన్నికల్లో మరల గ్రామీణ వైద్యుల సహాయ సహకారాలు అవసరం ఉంటుందని గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాన్ని కూటమి ప్రభుత్వం చేయవద్దని విన్న వించడం జరిగింది అజయ్ ఠాగూర్ జన సేన రాష్ట్ర నాయకులకు గ్రామీణ వైద్యుల సమస్యలు వివరించడం జరిగింది అజయ్ ఠాగూర్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు విఆర్ ఆంజనేయులు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి గెలుపుకు కృషి చేశారని కొనియాడారు జాతీయ ఆర్ఎంపి పి.ఎం.పి సంఘాల అధ్యక్షులు కొండి శెట్టి సురేష్ బాబు వారాహి యాత్ర సమయంలో మీడియా విభాగం లో విశిష్ట సేవలు అందించారని కొనియాడారు గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అజయ్ ఠాగూర్ హామీ ఇవ్వడం జరిగింది.

# మామిడికాయలకు... తలకాయలకు తేడా తెలియని వ్యక్తి జగన్

## మంత్రి నిమ్మల రామానాయుడు

### రాష్ట్రంలో కలియగ రాజకీయాలు నడుస్తున్నాయి అన్న మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలకు.... మంత్రి రామానాయుడు కౌంటర్



**మచిలీపట్నం (పెన్ పవర్) ఆగస్టు 05:**

ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలిసి....గుడ్లవల్లేరు లో మంత్రి నిమ్మల రామానాయుడు ప్రెస్ మీట్.. మంత్రి రామానాయుడు కామెంట్స్ వై నాట్ 175 లాంటిదే....జగన్ 2.0కూడా. అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే మంచిని చెప్పాలి. కన్ను పీకేస్తాం.. కాలు తీసేస్తాం... రప్పా రప్పా అంటూ నరికేస్తామంటే కుదురుతుందా. జగన్ ముఠా లూటీల సొమ్ము దొరకడంతో.... ఆందోళన మొదలైంది. జగన్ మానసిక పరిస్థితి బాగోలేదు.. సంఘ విద్రోహ శక్తులు, ఉగ్రవాదుల మాదిరి జగన్ ప్రవర్తిస్తున్నారు. విధ్వంసం సృష్టించేందుకే.... పరామర్శల ముసుగులో జగన్ పర్యటనలు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ,సంక్షేమ పాలన చూసి జగన్ కు భయం పట్టుకుంది. మునిగిపోతున్న వైసీపీ నావను కాపాడుకోవడానికె.... జగన్ ఆరాటమంతా. 2024లో జగన్ నుండి..... ఏపీ ప్రజలు విముక్తి పొందారు. బ్రిటిష్ పాలన కంటే దారుణంగా ఉండే....జగన్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎందుకు కోరుకుంటారు. భవిష్యత్తులో 11 సీట్లు కూడా రావని భావనతో.... రాష్ట్రంలో ప్రశాంతి,అరాచకం సృష్టిస్తున్నారు. అధికారంలో ఉన్నన్నాళ్లు తాడేపల్లి కొంప దాటి బయటికి వచ్చిన దాఖలాలు ఉన్నాయా?. పరదాల ముసుగులో జరిగే.... విధ్వంసం సృష్టించేందుకే పరామర్శల పేరుతో పర్యటిస్తున్నారు. పోలవరం నిర్మాణం చివరి దశకు చేరుకుంది, హామీలన్నీ అమలు చేస్తున్నాం, విశాఖ జోన్ సాధించాం, విశాఖ స్టీల్ కాపాడుకున్నాం... అమరావతి పరుగులు పెడుతుంది.... ఏపీలో సంక్షేమ అభివృద్ధి దూసుకుపోతుంది .... జగన్ సర్టిఫికెట్ కూటమి ప్రభుత్వానికి అవసరం లేదు. ఆర్థిక శాఖ చిల్లు కుండ మాదిరి ఉన్న ప్రజల మంచి కోసం సీఎం చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు.

# స్కూల్ కని చెప్పి వెళ్ళకుండా కనిపించని విద్యార్థులు

## తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

**వేటపాలెం, పెన్ పవర్ ,ఆగస్టు 05**

స్కూల్ కానీ చెప్పి వెళ్లకుండా తిరుగుతున్న ఇద్దరు విద్యార్థులను మంగళవారం పోలీసులు గుర్తించారు సాయంత్రం ఐదు గంటలకు తప్పిపోయిన ఇద్దరూ బాలురను గుర్తించి పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు ఈ సంఘటన పూర్వపరాలు వేటపాలెం ఎస్సై పి జనార్ధన్ కథనం ప్రకారం...ఉదయం పందిళ్ళపల్లి జడ్పీ హైస్కూల్ నందు 9 వ తరగతి చదువుతున్న గుత్తి పరిపూర్ణ, గడ్డం మహేష్ అను విద్యార్థులు స్కూల్ అని చెప్పి వెళ్ళకుండా కనపడకుండా వెళ్లిపోయారు. తల్లిదండ్రులు ఎంత వెతికినప్పటికీ దొరకలేదు. వేటపాలెం పోలీస్ స్టేషన్ కు సాయంత్రం ఐదు గంటలకు ఎస్ఐ పి జనార్దన్ దృష్టికి తల్లిదండ్రులు తీసుకువెళ్లారు వెంటనే స్పందించి స్టేషన్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల సహాయంతో స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు లో ఇద్దరు విద్యార్థులు తిరుగుతున్న ప్రదేశాన్ని గుర్తించి, 30 నిమిషాల వ్యవధి లోపే పిల్లల్ని తీసుకొని వచ్చి వాళ్ళ తల్లిదండ్రులకు అప్పగించారు ఈ సందర్భంగా వేటపాలెం ఎస్సై జనార్ధన మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డుడి ఉత్తర్వులు మేరకు మండలం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ జరుగుతుందనని తెలిపారు.





# జేఎన్టీయూ కాలేజీ అభివృద్దే ద్యేయంగా డాక్టర్ చదలవాడ అరవింద బాబు కృషి

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 5**


గత ఐదు సంవత్సరాల కాలంలో నరసరావుపేట జేఎన్టీయూ కాలేజీని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై మంగళవారం నాడు నిప్పులు చెరిగిన చదలవాడ అరవింద బాబు. నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ కాలేజీ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేకుండా పరిపాలన చేశారని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలు దోచుకుని దాచుకోవడమే తప్ప విద్యార్థుల భవిష్యత్తు గురించి, మౌలిక వసతుల గురించి ఒక్కసారి కూడా ఆలోచించని దోపిడి పాలకుడివి అని విమర్శలు గుప్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో ఏర్పడిన ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాత్రమే జేఎన్టీయూ కాలేజీ అభివృద్ధి దిశగా మళ్లిందని, గత 45 రోజుల క్రితమే కాలేజీని పూర్తిస్థాయిలో పరిశీలించి అధికారుల ద్వారా పనులు వేగంగా పూర్తిచేయాలంటూ ఆదేశాలు జారీ చేయబడ్డాయని గుర్తు చేశారు. మిగిలిన నిధులను కూడా తీసుకువచ్చి జేఎన్టీయూని విద్యార్థులకు అగ్రగామిగా తీర్చిదిద్దే బాధ్యతను నేటి ప్రభుత్వమే నిర్వహిస్తోందన్నారు. నాయకులు మాట్లాడుతూ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రజల మద్దతుతో గెలిచి నిత్యం జనంలో తిరుగుతూ, అభివృద్ధి కోసం కృషి చేస్తూ, ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ ఉన్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నువ్వు మాజీగానే మిగులతావు. ఎంతగా వేషాలు వేసినా ప్రజలు మోసపోవడనికి సిద్ధంగా లేరు అని హెచ్చరించారు. నేటి యువత, ప్రజలు ఎవరు నిజంగా పనిచేస్తున్నారో బాగా తెలుసుకుంటున్నారు, అని తెలుగుదేశం పార్టీ నాయకులు స్పష్టం చేశారు.





# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





**చీరాల,పెన్ పవర్,ఆగస్టు 05**

చీరాల మండలం బుర్లవారి పాలెం గ్రామం నందు మంగళవారం కోటి రూపాయలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధిపనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. గత వైసిపి హయాంలో అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శివలీల గ్రామస్తులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకి అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలి

### చిలకలూరిపేటలో తాసిల్దార్ షేక్ హుస్సేన్ కు విజ్ఞాపన పత్రం అందజేసిన జర్నలిస్టులు

### ఏపీయుడబ్ల్యుజే జిల్లా కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ -స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు షేక్ మస్తాన్ వలి










**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 05**

రాష్ట్రవ్యాప్తంగా ఏపీయుడబ్ల్యుజే డిమాండ్స్ డే లో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు పిలుపు మేరకు చిలకలూరిపేటలో ఏపీయుడబ్ల్యుజే చిలకలూరిపేట శాఖ ప్రెస్ క్లబ్ తరఫున చిలకలూరిపేట తహసిల్దార్ మహమ్మద్ హుస్సేన్ కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి నూతనంగా అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని, ఇంటి నివేసన స్థలాలు కేటాయించాలని,భీమా సౌకర్యం కల్పించాలని జర్నలిస్టుల కోరికలను వెంటనే అమలుపరిచేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యుజే జిల్లా కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అశోక్ కుమార్ ,స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు షేక్ మస్తాన్వలి, మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన కోరికలను వెంటనే ప్రభుత్వం తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ షేక్ దరియా వలి, కొచ్చర్ల చందు,నాదెండ్ల సుందర్ బాబు, సాతులూరి బెంజిమెన్, అమ్మనబ్రోలు శివ నారాయణ, ఆంజనేయులు, కొండపాటి రమేష్,షేక్ సిద్ధిక్,యాసం రవి కిరణ్ , నరసింహల శ్రీకాంత్, రావిపటి రాజా, తదితరులు పాల్గొన్నారు.

## 12వ రోజు శ్రీ కంచి కామాక్షమ్మ వారి

### శ్రావణ మాస పూజలు.





**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు 5**

మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రావణమాసం 12వ రోజు మంగళవారం వాసి శ్రీనివాసు- రుక్మిణి దంపతుల గృహంలో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పాదారవింద శతకము పారాయణ భట్టి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ కామాక్షి అమ్మవారి దేవాలయంలో తొమ్మిది సార్లు 9 పళ్ళు తీసుకుని త్రికరణ శుద్ధిగా అమ్మ నామం జపం చేస్తూ ప్రదక్షణ చేస్తే తన భక్తుల యొక్క కోరికలు నెరవేరుస్తుందని ఎందరో ఆ అమ్మ అనుగ్రహాన్ని పొందారని మహనీయులు, మహాత్ములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దుల నలిని, టీ వాణి,దర్శి శశికళ, వై ప్రభా,కే నాగమణి, శ్రీదేవి,లక్ష్మి, కే కుమారి,జి లక్ష్మి, నాగ నలిని,మోక్షిత, రాజ్యలక్ష్మి కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి టీజీ భరత్ జన్మదిన వేడుకలు

**పామూరు, పెన్‌పవర్, ఆగస్టు 05**

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు డీజే భరత్ జన్మదినం వేడుకలు పామూరులో ఘనంగా నిర్వహించారు. టీజీ. భరత్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగ అధ్యక్షులు పందిటి హరీష్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పందిటి హరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీజీ భరత్ తన స్పష్టమైన దృష్టితో, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతతో పరిశ్రమల రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు తీసుకెళ్తున్నారని హరీష్ తెలిపారు. యువతకు ప్రేరణగా నిలుస్తూ, ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పందిరి హరీష్ అన్నారు. ఆయన ఆయురారోగ్యంతో కూడిన దీర్ఘాయుష్షు కలగాలని, ఆయన ఆశయాలు నెరవేరాలని, రాష్ట్ర ప్రజల కోసం మరిన్ని సేవలు అందించాలని పందిరి హరీష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి

# అవగాహన కలిగి ఉండాలి



**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 05**

గుడ్ టచ్ –బ్యాడ్ టచ్ గురించి అవగాహన కలిగి ఉండాలని చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్.ఐ. హరిబాబు తెలిపారు. బాపట్ల జిల్లా ఎస్. పి. తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డి.ఎస్.పి. మోయిన్ సూచనలతో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం సోమవారం పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శక్తి మహిళా సంబంధిత నేరాలు, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలు, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శ్రద్ధగా విన్నారు. ఈ సందర్భంగా చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఎస్సై హరిబాబు మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచం లాంటిదని జిల్లాలోని ప్రతి ఒక్క మహిళ వారి మొబైలలో శక్తి యాప్ నిక్షిప్తం చేసుకోవాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా అనుకోని అవసరం వచ్చినప్పుడు పోలీసుల తక్షణ రక్షణ పొందడానికి శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పోలీస్ సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు శక్తి యాప్ వాట్సప్ నెంబర్ 79934 85111ను కూడా అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నెంబర్ కు వీడియో కాల్ లేదా వాయిస్ కాల్ లేదా మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్తాయన్నారు. వెంటనే శక్తి బృందాలు స్పందించి ఆపదలో ఉన్న మహిళ వద్దకు చేరుకొని సహాయం అందించడం జరుగుతుందన్నారు. 24/7 అందుబాటులో ఉంటుందని తెలిపారు. విద్యార్థుల అవగాహన కోసం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి డెమో నిర్వహించామని, ఏ స్పర్శ మంచిది? ఏది చెడు? అనే విషయాలను స్పష్టంగా వివరించామన్నారు మహిళా సంబంధిత నేరాలు బాల్యవాహాల వలన కలిగే అనర్థాలు సైబర్ నేరాల గురించి వివరించామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన హెల్ప్ లైన్ నెంబర్లు 110, 112,1098,181, 1930, 1972 ల గురించి కూడా అవగాహన కల్పించామన్నారు. విద్యార్థులచే శక్తి లోగో ప్రదర్శింప చేశారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎస్సై పి జనార్ధన్, ట్రైనింగ్ ఎస్ ఐ జగ్జీవన్ రావు, చీరాల శక్తి సబ్ డివిజన్ టీం సభ్యులు మహిళా ఏఎస్ఐ శివకుమారి కె. సుబ్బారావు, లోకేశ్వరరావు, ధనలక్ష్మి, సునీత, ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అథ్లెటిక్స్ మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించిన వేటపాలెం గర్ల్స్ హైస్కూల్









**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 05**

మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వేటపాలెం గర్ల్స్ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సరోజిని ఆధ్వర్యంలో విద్యార్థులకు జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో లాంగ్ జంప్, షాట్ పుట్, స్కిప్పింగ్, మ్యూజికల్ ఛైర్స్ మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు అథ్లెటిక్స్ పోటీలు వ్యాయామ ఉపాధ్యాయులు జె. దేవ బిక్షం జె. శ్రావణి నిర్వహించగా, డ్రాయింగ్ పోటీలు సోషల్, బయాలజీ ఉపాధ్యాయులు నిర్వహించారు. డ్రాయింగ్ పోటీల్లో మొత్తం 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. స్వాతంత్రోద్యమానికి కృషిచేసిన విప్లవ వీరులు భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రాలను ఎక్కువ మంది విద్యార్థులు గీయడం జరిగింది. బహుమతులను ఆగస్టు 15న అందజేస్తారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### శాసనసభ్యులు ఉగ్ర



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, ఆగస్టు 5**

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 1, 2 వార్డుల్లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. 2రోజులుగా స్థానికులకు ముందస్తు సమాచారం అందించి డ్రైనేజ్ కాలువల శుభ్రపరచడం, చెట్లు తొలగించడం, చెత్త నివారణ వంటి పనులు చేపట్టారు. ఈసందర్భంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు శాసనసభ్యులు ఉగ్ర తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. వార్డులు మరింత శుభ్రంగా, ఆరోగ్యకర వాతావరణంతో ఉండేలా నిరంతర చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి, మునిసిపల్ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి రూ.కోటి చెక్కు అందించిన జిల్లా ఎస్పీ




**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జూలై 5**

విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబానికి పోలీస్ శాఖ అన్నివిధాలుగా అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పేర్కొన్నారు. దొనకొండ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన కానిస్టేబుల్ యస్.బాల ఉగ్ర ఫిబ్రవరి 2 వ తేదీన న చిలకలూరి పేట జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సంఘటనకు సంబంధించి కానిస్టేబుల్ కుటుంబానికి కందుకూరులోని స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా పోలీస్ శాలరీ ప్యాకేజి (ఆక్సిడెంటల్ డెత్ బెనిఫిట్స్) ద్వారా మంజూరైన రూ.కోటి రూపాయలు చెక్కును యస్.బాల ఉగ్ర సతీమణి మంజులాదేవికి మంగళవారం జిల్లా ఎస్పీ ఆయన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, అంకితభావంతో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని కోల్పోవడం పోలీస్ శాఖకు తీరనిలోటుని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. అలాగే, కారుణ్య నియామక ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నుండి రావలసిన అన్ని బెనిఫిట్స్ ను త్వరగా వచ్చే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీవో ఏవో రామ్మోహన్ రావు, ఆర్ ఐ సీతారామి రెడ్డి, కందుకూరు ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వి.అప్పలరాజు తరుపున చీఫ్ మేనేజర్ డి.శ్రీనివాస్ కృష్ణ, డిప్యూటీ మేనేజర్ బి.యన్.బి.చారి డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## విత్తనాలు పురుగుమందులు కొనుగోలు చేసిన రైతులు రసీదులను భద్రపరుచుకోవాలి



**బేస్తవారిపేట, పెన్ పవర్ ఆగస్టు 5:**

బేస్తవారిపేట మండలంలోని పెంచికలపాడు మరియు చిట్టి చర్ల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రఫీక్ మాట్లాడుతూ మొక్కజొన్న పైరును విత్తన ఉత్పత్తి కొరకు సాగు చేసే రైతులు విత్తనాత్పత్తి కంపెనీ ప్రతినిధుల నుండి అగ్రిమెంట్ తీసుకున్న తర్వాతనే సాగు చేయాలని తెలియజేసినారు. అలాగే ఎరువుల దుకాణాల నందు విత్తనములు ఎరువులు పురుగు మందులు మొదలైనవి ఏవి కొనుగోలు చేసిన దుకాణ యజమానుల నుండి అడిగి రసీదులు పొందవలెనని అలా తీసుకున్న మసీదులను మరియు ప్యాకెట్లను భద్రంగా ఉంచుకోవాలని తెలియజేసినారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద మన ప్రకాశం జిల్లా కు వరి కంది ఎండుమిరప మినుము సజ్జ పైర్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి ఆగస్టు 14వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, కావున పై పైర్లు వేసిన రైతులందరూ మీసేవ కేంద్రాల నందు క్రాఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి పీఎం ఎఫ్బి వై పథకంలో నమోదు చేయించుకోవాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్, రైతు సేవ కేంద్రాల సిబ్బంది శ్రీలక్ష్మి, ప్రవీణ్ కుమార్, వ్యవసాయ విస్తరణాధికారి ఎన్ ఆది గణేష్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థుల భద్రతపై విస్తృత అవగాహన






**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జూలై 5**

జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు పాఠశాలలు కళాశాలల్లో, మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డయల్ 100/112 సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, పోక్సో చట్టాలపై అవగాహన, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు, మహిళలపై జరిగే నేరాలు, వాటిపై ఉన్న చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు, తమ భవిష్యత్తును సురక్షితంగా ఎలా నిర్మించుకోవాలో పలు సూచనలు తెలియచేశారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 05**

విద్యుత్ మరమ్మత్తుల కారణంగా బుధవారం పేర్నమిట్ట, ప్రతిభ కాలేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, అమరావతినగర్, లింగారెడ్డికుంట, టొబాకో బోర్డు, ద్వారకా నగర్ తదితర ప్రాంతాలలో ఉదయం 9 గం నుండి మధ్యాహ్నం 1 గం వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె.వి పాండురంగ రావు తెలియజేశారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## పేద విద్యార్థులకు రావెళ్ల ఫౌండేషన్ అండగా నిలుస్తోంది

### డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్



**చల్లపల్లి పెన్ పవర్ ఆగస్ట్ 5**

పేద విద్యార్థులకు రావెళ్ల ఫౌండేషన్ అండగా నిలుస్తున్నట్లు చల్లపల్లి డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్ తెలిపారు. మంగళవారం చల్లపల్లిలో ఆముదార్లంక గ్రామానికి చెందిన పేద విద్యార్థి వేములపల్లి వంశీ విద్యాభ్యాసం కోసం రావెళ్ళ ఫౌండేషన్ చైర్మన్ రావెళ్ల ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అతని తల్లి నాగమల్లేశ్వరికి దిలీప్ కుమార్ చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ, బీసీ నాయకులు జన్ను నాంచారయ్య, బోలెం సాయిబాబు, పఠాన్ జిలాని పాల్గొన్నారు.

## పల్లికోన, కోనేటిపురంలలో పొలం పిలుస్తోంది

**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు,5**

మండల పరిధిలోని పల్లెకోన,కోనేటిపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ వెద పద్ధతిలో నాటిన రైతులు,నాటుకున్న 25 రోజుల లోపు కలుపు మందు పిచికారీ చేసుకోవటం ద్వారా పైరులో కలుపు ఉధృతిని తగ్గించుకోవచ్చు నని తెలిపారు.జింకు ధాతు లోపాన్ని నివారించు కోవటానికి వారం రోజుల గడువులో 2 సార్లు,2గ్రాముల మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఇఓలు కారంకి.లక్ష్మీ ప్రసన్న,వి.బుష్,టి. అఖిల,వి.ఎఎ లు రత్నరాజు,యుగంధర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



## కృత్రిమ విద్య పెంపుపై మాగుంట ప్రశ్న

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఆగష్టు 05**



దేశం వ్యాప్తంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో పాఠశాలల్లో, కళాశాలలలో కృత్రిమ విద్య, యంత్ర అభ్యసనం (మెషిన్ లెర్నింగ్) సాంకేతిక నూతన ఆవిష్కరణ, శిక్షణ కార్యక్రమాలు, కోర్సులు, మౌలికవసతుల కల్పన పై పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నను లేవనెత్తారు. కేంద్ర విద్యా శాఖ సహాయక మంత్రి, జయంత్ చౌదరి సమాదానమిస్తూ జాతీయ విద్యా విధానం 2020 కృత్రిమ విద్య, యంత్ర అభ్యసనం (మెషిన్ లెర్నింగ్), సాంకేతిక నూతన ఆవిష్కరణ ప్రాముఖ్యతను గుర్తించినదని తెలిపారు. కృత్రిమ విద్య, డిజైన్ రూపకల్పన, సమగ్ర ఆరోగ్యం, సేంద్రీయ జీవనం, పర్యావరణ విద్య, ప్రపంచ పౌరసత్వ విద్య మొదలగు సమకాలీన విషయాల పరిచయం గురించి వివిధ ముఖ్య నైపుణ్యాలను విద్యార్థులలో పెంపుదల చేయబడునని తెలిపారు. దేశంలో 6 నుండి 9 తరగతులలో పూర్తి కృత్రిమ విద్య అందించే పాఠశాలలు 8,834 వుండగా, 10 నుండి 12 తరగతులలో ఆప్షనల్ సబ్జెక్టుగా అందించే పాఠశాలలు 10,005 వున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10 వ తరగతిలో పూర్తి కృత్రిమ విద్య అందించే పాఠశాలలు 75 వుండగా, 12 తరగతిలో 7 పాఠశాలలు వున్నాయని ప్రకాశం జిల్లాలో 10 వ తరగతిలో 5 వుండగా, 12 తరగతిలో 1 పాఠశాల వున్నదని తెలిపారు. దేశంలో 2019 నుండి 10,000 మంది ఉపాధ్యాయులకు ఇంటెల్, ఐ.బి.యం. నైలిట్ తదితర విద్యా సంస్థల నిపుణులచేత కృత్రిమ విద్యలో శిక్షణ ఇవ్వడం, అందరికి ఆన్ లైన్ సెమినార్లు నిర్వహించి కృత్రిమ విద్య గురించి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. దేశంలో డెస్క్ టాపులు కలిగినవి 4,76,669, లాప్ టాపులు కలిగినవి 2,56,392, టాబ్లెట్స్ కలిగినవి 2, పాఠశాలలలో 75,857, స్మార్ట్ తరగతి గదులు కలిగినవి 3,59,459 ఇంటర్ నెట్ కలిగినవి 7,92,992 పాఠశాలలు వున్నాయని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిచ్చే చంద్రబాబుకి.... విషపూరిత మద్యంతో ప్రాణాలు తీసిన జగన్ మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకోవాలి : ప్రత్తిపాటి

జగన్ మద్యం స్కామ్..బోఫోర్స్ స్కామ్ కంటే ప్రమాదకరమైంది. : ప్రత్తిపాటి

ప్రజల ప్రాణాలే పెట్టుబడిగా వ్యాపారంచేసి కోట్లు దోచేసినవారు.. నిస్సిగ్గుగా అమాయకులమంటున్నారు : ప్రత్తిపాటి

కక్షసాధింపులని గగ్గోలు పెట్టే నోళ్లన్నీ జైలుగోడల మధ్య మూతపడతాయి : ప్రత్తిపాటి

కీలెరిగి వాతపెట్టే కూటమిప్రభుత్వంలో వైసీపీనేతల కుట్ర రాజకీయాలు సాగవు : ప్రత్తిపాటి

మద్యం అమ్మకాల్లో చంద్రబాబుకి.... జగన్ కు ఉన్న తేడా చూడండి.

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 05**



నాణ్యమైన మద్యాన్ని తక్కువధరకు మాత్రమే రాష్ట్రంలో అమ్మాలని, ప్రజల ఆరోగ్యం కంటే ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదని నిర్మొహమాటంగా చెప్పారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ప్రజలప్రాణాలు పోయినా పర్లేదు... వారితో విషపూరిత మద్యం తాగించి.. నా ఖజానా నింపండి అని తనపార్టీవారిని, అధికారుల్ని పీడించి రూ.3,700కోట్లు కొల్లగొట్టాడు జగన్ రెడ్డి. ఒకరిది ప్రజల హితం కోరే స్వభావమైతే.. మరొకరిది స్వార్థపూరిత నిరంకుశ విధానం. ఇద్దరి మధ్య ఉన్న బేధాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి. మద్యం పాలసీ అంటే కేవలం ఆదాయంగా చూసే నాయకులకు భిన్నంగా చంద్రబాబు మద్యం పాలసీని అమలుచేస్తున్నారు. మద్యం పాలసీ అంటే కేవలం ప్రభుత్వానికి వచ్చే ఆదాయంగా మాత్రమే చూసే ముఖ్యమంత్రులకు భిన్నంగా చంద్రబాబు సెప్టెంబర్ 1 నుంచి నూతన మద్యం విధానాన్ని రాష్ట్రంలో అమలుచేయనుండటం నిజంగా గర్వించాల్సిన విషయం. జగన్ హయాంలో ఏపీ మద్యం ఆదాయం పొరుగురాష్ట్రాలకు వెళ్తే, ఇప్పుడు పొరుగు రాష్ట్రాల్లో మద్యం ఆదాయం తగ్గడం చంద్రబాబు మద్యం పాలసీలో ప్రవేశపెట్టిన సంస్కరణల ప్రభావమేనని చెప్పాలి. వైసీపీ ప్రభుత్వంలో 100 రూపాయలది ఉందా.. 200 ల సీసా ఉందా.. 300ల మందు ఉందా అనే అడిగే పరిస్థితి.. దానికో పేరు.. బ్రాండ్ .. నాణ్యతా ప్రమాణాల నిర్ధారణ లేబుల్స్ ఏవీ ఉండవు.. కొత్త సీసాలో సరికొత్తగా తయారుచేసిన రంగురంగుల విషపు ద్రావణం మాత్రమే మద్యంగా ఉండేది. మరిప్పుడు.. మద్యపాన ప్రియులకు నచ్చిన బ్రాండ్స్..తక్కువ ధరల్లో .. ప్రధానమైన లిక్కర్ కంపెనీల నాణ్యమైన మద్యం మాత్రమే అమ్ముతున్నారు. అలాంటి దానిలో కూడా ఇంకా ఆల్కహాల్ శాతం తక్కువ ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి నిన్నటి సమీక్షలో చెప్పడం..ప్రజలఆరోగ్యరక్షణపై ఆయనకున్న నిఖార్సైన నిబద్ధతకు నిదర్శనం.

**జగన్ మద్యం స్కామ్ బోఫోర్స్ స్కామ్ కంటే ప్రమాదకరమైంది..**

జగన్ మద్యం స్కామ్... బోఫోర్స్ స్కామ్ కంటే ఘోరమైంది. నాడు బోఫోర్స్ యుద్ధవిమానాల కొనుగోలులో అవినీతికి పాల్పడినందున దేశ భద్రత.. ప్రజల రక్షణకు ఎలాగైతే కనిపించని ప్రమాదం వాటిల్లిందో.. అంతకు 100 రెట్ల ప్రభావం జగన్ మద్యం స్కామ్ వల్ల రాష్ట్రప్రజానీకం అనుభవించింది.. నేటికీ అనుభవిస్తోంది. ప్రజల ప్రాణాలే పెట్టుబడిగా పెట్టి వైసీపీ ప్రభుత్వం యథేచ్ఛగా విషపూరిత మద్యం అమ్మకాలు సాగించింది. బలహీనులైన మందుబాబుల ప్రాణాలతో చెలగాటమాడి వైసీపీనేతలు వేలకోట్లు కొల్లగొట్టారు. అటువంటి వారి పాపాల భారాన్ని నేడు రాష్ట్రంలోని జైళ్లకూడా మోయలేని పరిస్థితి.

**జగన్ ముఖ్యమంత్రిగా ఉండటమే అన్ని అనర్థాలు..ఆకృత్యాలకు కారణం**

క్రిమినల్ మనస్తత్వమున్న జగన్ .. ముఖ్యమంత్రి స్థానంలో ఉండటమే రాష్ట్రంలో గత ఐదేళ్లలో జరిగిన అనర్థాలు, ఆకృత్యాలకు కారణం. మద్యం సహా ఇసుక, ల్యాండ్, శాండ్.. సిలికా, క్వార్ట్జ ఆఖరికి మట్టి సహా ప్రకృతి సంపదను, ప్రజల.. ప్రభుత్వ ఆస్తుల్ని యథేచ్ఛగా దోచేసిన జగన్ ఆయన పార్టీనేతలు ఇప్పటికీ చింతచచ్చినా పులుపు చావలేదన్నట్టే మాట్లాడుతున్నారు. లిక్కర్ స్కామే లేనట్టు.. మద్యం అమ్మకాల్లో తామే తప్పుచేయనట్టు.. తమకేమీ తెలియనట్టే బుకాయించడం గుండెలు తీసిన జగన్ బంట్లుకే సాధ్యం. చంద్రబాబు నిజంగా కక్షసాధింపులకు పాల్పడితే.. వైసీపీ నేతలు రోడ్లపైకి కాదు కదా..ఇళ్లలో కూడా ప్రశాంతంగా ఉండలేరు.. కీలెరిగి వాతపెట్టే కూటమిప్రభుత్వంలో తమ ఆటలు సాగవని..బలప్రదర్శనలు కుదవరని.. కుట్రరాజకీయాలు పనిచేయవని జగన్.. వైసీపీనేతలు గ్రహించాలి.

**తాము అమాయకులమనే నోళ్లన్నీ జైలుగోడల్లో మూతపడతాయి**

మద్యం కుంభకోణం గుట్టుమట్లు బయటపడుతున్నా.. నిందితులు ఒక్కొక్కరు పట్టుబడుతున్నా.. ప్రజల రక్తాన్నిపీల్చి దోచి, దాచిన నోట్లకట్లలు కళ్లముందు కనిపిస్తున్నా... సిట్ విచారణలో రోజుకో కొత్త కుట్రకోణం వెలుగుచూస్తున్నా.. ఇంకా నిస్సిగ్గుగా తమకే పాపం తెలియదన్నట్టు మీడియాముందు వేషాలేస్తున్న వారితో పాటు, తాము అమాయకులం.. సచ్ఛీలురం.. తమపై పాలకులు కక్షసాధింపులకు పాల్పడుతున్నారంటున్న వైసీపీ నేతల మురికినోళ్లు, జైలుగోడల మధ్యకు చేరాక మూతపడతాయి.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.

## జర్నలిస్టులందరికీ నూతన అక్రిడిడేషన్లు వెంటనే మంజూరు చేయాలి

### ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ రమేష్ బాబు



**మచిలీపట్నం (పెన్ పవర్) ఆగస్టు 05**

జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేసి, ప్రమాద బీమా పాలసీని వెంటనే అమలు చేయాలని ఏపీ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు డిమాండ్ చేశారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో మంగళవారం జర్నలిస్ట్ డిమాండ్ డే కార్యక్రమంను రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కన్వీనర్ రమేష్ బాబు మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు ఇస్తున్న అక్రిడిడేషన్ల మంజూరు విషయంలో ప్రభుత్వం వాయిదాలు వేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నిబద్ధతతో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ లను మంజూరు చేసి ప్రభుత్వం గుర్తింపు నివ్వాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్ల మంజూరు విషయంలో రెన్యువల్ విధానానికి ఇప్పటికైనా స్వస్తి పలకాలని కోరారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి 16 మాసాలు కావస్తున్నప్పటికీ నూతన అక్రిడిడేషన్ లను మంజూరు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. అక్రిడిడేషన్ లు, ప్రమాద బీమా పాలసీతో పాటు జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై రాష్ట్ర నాయకత్వం సమాచార శాఖ కమిషనర్, మంత్రి పార్థ సారథి, చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లిన ప్రభుత్వ స్పందించకపోవడం విచారకరమన్నారు. అలాగే పాత్రికేయ వృత్తిలో అనేక సేవలు అందించి సమాజ అభివృద్ధికి పాటుపడి పదవి విరమణ చేసిన జర్నలిస్ట్ లకు బీహార్ తరహాలో ఏపిలో కూడా రూ. 20 వేలు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పి అశోక్ కుమార్, నాగేశ్వరరావు, నియోజకవర్గ కమిటీ నాయకులు కౌసర్, షరీఫ్, రఫీ, లాజర్, రామకృష్ణ, కిషోర్, జాషువా, ప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు




**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 5**

నరసరావుపేట శాసనసభ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. మంగళవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు బరంపేటలోని కరెంట్ ఆఫీస్ వద్ద నిర్మాణంలో ఉన్న కల్వర్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో సమావేశమై, పనుల పురోగతి మరియు నాణ్యత గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం, ఎమ్మెల్యే అరవింద బాబు పక్కనే ఉన్న ఓరియంటెడ్ స్కూల్ వద్ద గ్రౌండ్ మరియు కాలవల నిర్మాణ పనులను కూడా సందర్శించారు. ఈ పనులు స్థానికులకు మెరుగైన సౌకర్యాలను అందించడంతో పాటు, ప్రాంత అభివృద్ధికి దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే, వారి సమస్యలను ఓపిగ్గా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మా నియోజకవర్గంలో ప్రతి గ్రామం, ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలన్నదే నా లక్ష్యం అని చెప్పారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించి, మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తాం, అని చదలవాడ అరవింద బాబు తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు చేస్తున్న కృషిని స్థానికులు ప్రశంసించారు. ఈ సందర్భనలో అధికారులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.